నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, బుధవారం 23 అక్టోబర్ 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

కేసీఆర్ సర్కారే బాగుండే..

- కాంగ్రెసోళ్లు వచ్చి రైతులను ముంచిండ్రు
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో రైతుల ఆవేదన

హన్వాడ మండలం షేక్‌పల్లిలో రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, అక్టోబర్ 22 : కేసీఆర్ సర్కారే బాగుండే. కాంగ్రెస్ సర్కారొచ్చినంక ఎరుగకపోయి ఇరుక్కుపోయినట్లు రైతులందరం బాధప డతున్నామని పలువురు రైతులు వాపో యారు. హన్వాడ మండలం షేక్‌పల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గ్రామంలోని పలువురు రైతులతో ముచ్చటించారు. రూ. 2లక్షల రుణమాఫీ అయ్యిందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. చాలా మంది రుణమాఫీ కాలేదని చెప్పారు. కేసీఆర్ సారు ఉన్నప్పుడే బాగుండేదయ్యా అన్నీ టైంకు వొస్తుండే అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పెట్టుబడి లేకపాయే.. ఈ వానకాలమైనా ఇస్తారనుకుంటే ఇప్పుడు కూడా ఇయ్యమంటున్నారని తెలిపారు. ఈయింత వానలు కురువకపోతే నిండా ముని గోల్లోకుని వాపోయారు. కాంగ్రెస్ సర్కారు రైతులకు ఒరుగ జెట్టిందేమీ లేదని, కేసీఆర్ సారే మళ్లా రావాలన్నారు. ఇందుకు మంత్రి స్పందించి ధైర్యంగా ఉండాలని మీ సమస్యలపై ప్రభుత్వాన్ని నిల దీస్తామని తెలిపారు.


వనపర్తిలో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

బాధ్యతగల ప్రతిపక్షంగా పోరాడుదాం

- ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగ ట్టాలి
- కాంగ్రెస్ హామీలన్నీ నెరవేర్చే వరకు వది లే లేదు
- ఈ నెల 29న రైతు సమర భేరీ
- ముఖ్యఅతి థిగా హాజరుకానున్న మాజీ మంత్రి హరీశ్‌రావు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : రైతులను నిలు వూ ముంచిన కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై ఈనెల 29న వనపర్తిలో రైతులతో సమరభేరీ మోగిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వనపర్తిలో సింగిరెడ్డి నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉన్న సంక్షేమ పథకాలకు తిలోదకాలిచ్చిందని మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వలేమని మంత్రులు చెప్పడం సిగ్గుచేటని, కర్షకులకు అండగా నిలవాల్సింది పోయి వారికిచ్చే పెట్టుబడి సాయం ఇవ్వక పోకడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై తీవ్ర ఆవేదనలో ఉన్న రైతుల పక్షాన బాధ్యతగల ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పోరా టానికి సిద్ధమైందని తెలిపారు. ప్రతి మహి కు రూ.2,500, యువతులకు స్కూటీలు, నిరు ద్యోగ భృతి, కల్యా ణలక్ష్మి సాయంతోపాటు తులం బంగారం, రూ.4వేల ఆసరా పింఛన్లు తదితర హామీల అమలుకు ప్రతిఒక్కరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టేందుకు రైతు సమర భేరీకి ప్రజలను సమీకరించాలని కోరారు.

సమరభేరీకి హరీశ్‌రావు..

వనపర్తిలో జరుగుతున్న రైతుల సమరభేరీ సదస్సుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అథితిగా పాల్గొం టారని నిరంజన్‌రెడ్డి చెప్పారు. ఇదే సమయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు సింగిరెడ్డికి ఫోన్ చేసి నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేశారు. రోడ్ల విస్తరణ, మత్స్య కళాశాల, జేఎన్‌టీయూ కళాశాల, ఐటీ టవర్ వంటి గొప్ప అభివృద్ధి పనులను నిరంజన్ రెడ్డి సాధిం చారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సమరభేరి ద్వారా రేవంత్‌రెడ్డి మెడలు వంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేలా సమరభేరీ సదస్సు నిర్వహించుకుందామనివివరించారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు లక్ష్మయ్య, కురుమూర్తి యాదవ్, రమేశ్ గౌడ్, కృష్ణయ్య, కృష్ణానాయక్, లక్ష్మారెడ్డి, సామ్య నాయక్, వెంకటేశ్, జగన్నాథం, జాత్రూ నాయక్, నాగన్న యాదవ్, కృష్ణ, తిరుమల్, అశోక్, రవి, రహీం, గులాం ఖాదర్, గిరి, రాము, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న ప్రభుత్వం

అచ్చంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- సీఎం సొంత నియోజకవర్గంలో జీరో అభివృద్ధి
- గుప్త నిధుల వేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రధాన అను చులు
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 22 : ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కారు ప్రజా ధాన్ని లూటీ చేస్తున్నదని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు విమర్శించారు. మంగళవారం అచ్చంపేటలోని టీచర్స్‌కాలనీలో గల తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లా డారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం అచ్చంపేటలో అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో అచ్చం పేట నియోజకవర్గానికి అ చ్చంపేట ఎత్తి పోతల పథకం కోసం శంకు స్థాపన చేస్తే శిలా ఫలకాలు తొల గిచి పనులను నిర్వహిం చకుండా నిర్ల క్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. అమలు కాని హాయిలాపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో మైలారం మైనిం గ్‌ను నిలిపివేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అడ్డగోలుగా మైనింగ్ తవ్వకాలు జరుపుతూ రూ.వేల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. మైనింగ్ తవ్వకాలకు వ్యతి రేకంగా మైలారం గ్రామ ప్రజలు ధర్నాలు చేస్తే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. గుప్తనిధుల వేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రధాన అనుచరులే అమ్రాబాద్ మండలంలోని లక్ష్మాపూర్ శ్రీ లక్ష్మీ నర్సింహ్మస్వామి ఆలయంలో గుప్తని ధులు తవ్వుతూ అడ్డంగా దొరి కినా నేటికీ వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటూ ప్రజావ్యతి రేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నదన్నారు. సమా వేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మగౌడ్, కౌన్సిలర్ రమేశ్‌రావు, నాయకులు అమీనొద్దీన్, కేటీ తిరుపతయ్య, బల్మూర్ సింగిల్ విండో చైర్మన్ జబ్బు నర్సయ్య యాదవ్, పదర మాజీ జెడ్పీటీసీ రాంబా బూయాక్, ప్రవీణ్‌గౌడ్, ఉప్పునుంతల, చారకొండ మండలాల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రావు, నాయకులు శంకర్‌మాదిగ, షేక్ ఖలీల్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన ఆదిశేషు

- లంచం తీసుకుంటూ పట్టుబడిన పెబ్బేరు కమిషనర్

పెబ్బేరు, అక్టోబర్ 22 : పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ జి.ఆదిశేషు రూ.20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబ డ్డారు. మున్సిపల్ బిల్లుల చెల్లింపు విషయంలో ఓ కాంట్రాక్టర్ నుంచి డబ్బులు డిమాండ్ చేసి తీసుకుంటుండగా, ఆయనను అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఉలిక్కిప డ్డారు. రెండేండ్ల కిందట హైదరా బాద్ కార్యాలయం నుంచి పెబ్బేరు కమిషనర్‌గా బదిలీపై వచ్చిన ఆదిశేషు ఆది నుంచి వివా దాస్పదుడే. ముఖ్యంగా పాలకవర్గంతో ఏనాడూ సఖ్యతగా కొన సాగు దాఖలాలు లేవని తెలు స్తోంది. ఆయన ఒంటెద్దు పోకడలతో పాలకవర్గ సభ్యులే కాకుండా ప్రజలు కూడా ఇబ్బందులకు గురైనట్లు ఆరోప ణలున్నాయి. తీరు మార్చుకోవాలని ప్రజాప్రతినిధులు ఎన్నో పర్యాయాలు సూచించినప్పటికీ ఆయన పెడచెవిన పెట్టినట్లు తెలుస్తోంది. ఆయన వ్యవహారశైలితో పట్టణంలోని పలు సమస్య లు పరి ష్కారానికి నోచుకోవడం లేదని, అభివృద్ధి పనుల కు ఆయన అడ్డు తగులుతూ ఇబ్బందులకు గురి చేశారని ఒక కౌన్సిలర్ వాపో యారు. పలు పర్యా యాలు వి వాదాస్పద నిర్ణయాలతో పాలకవర్గాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినట్లు కూడా ఆరోప ణలు న్నాయి. లంచాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కొందరు ఇటీవలే సూచించినప్పటికీ.. ఆయన పెడ చెవున పెట్టి చివరికి ఏసీబీ వలకు చిక్కడంపై సామాజిక మాధ్యమాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

టీబీ డ్యాంకు పోటెత్తిన వరద

అయిజ/శ్రీశైలం, అక్టోబర్ 22 : కర్ణాటకలోని ఎగువన కురుస్తున్న వర్షాలతో టీబీడ్యాంకు వరద పోటెత్తింది. మంగ ళవారం డ్యాంకు ఇన్‌ఫ్లో 1,12,136, అవుట్‌ఫ్లో 1,12,136 క్యూసెక్కులుగా నమో దైంది. దీంతో 23 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వది లారు. డ్యాంలో ప్రస్తుతం 101.421 టీఎం సీల నిల్వ ఉన్నది. ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో 48,370, అవుట్‌ఫ్లో 47,700 క్యూసెక్కులుగా నమోదుకాగా.. ఆయకట్టుకు 670 క్యూసెక్కులు వది లారు. ప్రస్తుతం ఆనకట్టలో 11 అడుగుల మేర నీటి మట్టం ఉన్నది. ఇదిలా ఉండగా, ఆల్మట్టి ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 38,093, అవుట్‌ఫ్లో 38,093 క్యూసెక్కులుగా నమోదైంది. నారాయ ణపూర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 44,910, అవుట్‌ఫ్లో 31,304 క్యూసెక్కులుగా ఉన్నది. జూరాల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 48 వేల, అవుట్‌ఫ్లో 41,845 క్యూసెక్కులుగా నమో దైంది. 39,188 క్యూసెక్కులతో ఐదు యూనిట్లలో విద్యుదుత్పత్తి చేస్తున్నారు. కాల్వలకు నీటిని వదులుతుండగా, ప్రస్తుతం 8.969 టీఎం సీల నిల్వ ఉన్నది. శ్రీశైలం జలా శయానికి ఇన్‌ఫ్లో 1,23,587, అవుట్‌ఫ్లో 66,330 క్యూసెక్కులుగా నమో దైంది. డ్యాం రెండు గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని వదులుతున్నారు. పూర్తి స్థాయి నీటి నిల్వ 215 టీఎం సీలు కాగా.. ప్రస్తుతం 211.47 టీఎం సీల నిల్వ ఉన్నది.

- జేఎన్‌టీయూ విద్యార్థుల నిరసన
- నాలుగు గంటల పాటు వనపర్తిలో రాస్తా రోకో
- మద్దతు తెలి పిన బీఆర్ఎస్‌వీ, పలు విద్యార్థి సంఘాలు

వనపర్తిలో రాస్తారోకో చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

సర్కారుకు మా సమస్యలు పట్టవా..?

వనపర్తి టౌన్, అక్టోబర్ 22 : వనపర్తి జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ కళాశాలలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం కళాశాల విద్యార్థులు కదం తొక్కారు. వనపర్తి, గోపాలపేట ప్రధాన రహదారిపై 4గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జేఎన్‌టీయూ కొత్త భవనాలు లేక అద్దె భవనంలోనే కొన సాగుతున్నదని, తరగతుల కొరత, ల్యాబ్‌లు, లైబ్రరీ, కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పలుమార్లు వీసీ, రిజిస్ట్రర్ల దృష్టికి తీసుకెళ్లి ఎన్ని వినతులు ఇచ్చినా పట్టించుకో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల తాత్కాలిక హాస్టల్‌లో కనీస వసతులు లేవని, టాయిలెట్స్, వాష్‌రూమ్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపో యారు. విద్యార్థులు సమస్యలపై ప్రశ్నిస్తే ప్రాక్టికల్స్‌లో మార్కులు తగ్గిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరు కొని విద్యార్థులను శాంతింపజేసి ప్రిన్సిపాల్, రిజిస్ట్రార్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వారం రోజుల్లో పరిష్కరి స్తాకుని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థినీ విద్యార్థులు ఆందోళన విరమించారు. అనంతరం కళాశాలలోని హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరి శీంచారు.

వాహనాల రాకపోకలను అడ్డుకుంటున్న విద్యార్థులు

బీఆర్ఎస్వీ నాయకుల మద్దతు

జేఎ న్‌టీయూ సమస్యలపై నిరసన తెలు పుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్వీ నాయకులు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిందని బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, పట్ట ణ, మండల అధ్య క్షులు గిరి, రాములు అన్నా రు. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వారం రోజుల్లో పరిష్కరిం చక పోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అదేవి ధంగా బీజేపీతోపాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పిస్తాం

- ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 22 : యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై ఎంపీ మల్లురవి అధ్య క్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ విద్య, నైపుణ్యంతోపాటు అంతర్జాతీయ స్థాయి ప్రమా ణాలతో యువత స్వయం ఉపాధి లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలతోపాటు యువతకు ఉద్యోగ కల్పనపై అవగాహన కల్పించేందుకు రూ.50లక్షల నిధులతో క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్లు ప్రతి జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేలా సమాచారాన్ని పుస్తక రూపంలో రూపొందించాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ పార్లమెంట్ పరి ధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బల హీన వర్గాల యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో అవగాహన సదస్సును నిర్వ హిం చామన్నారు. నెల రోజుల తర్వాత డీసీసీబీ ఆధ్వర్యంలో రూ.150కోట్లతో నాగర్‌కర్నూ ల్‌లో లోన్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజే శ్ రెడ్డి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మేఘా రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మైనార్టీ ఫైనా న్స్ కార్పొ రేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, కేం ద్ర ప్రభుత్వరంగ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

రైతులపై కక్ష సాధింపెందుకు?


మాట్లాడుతున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

- గతంలో ఎన్నడూ లేనిది పుంజనూరు లిఫ్టునకు కరెంటు బిల్లు నోటీసులు
- సీఎం రేవంత్‌రెడ్డి, సంబం ధిత అధికారులు స్పందించాలి
- కర్షకులకు అన్యాయం చేస్తే సహించేది లేదు
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్, అక్టోబర్ 22 : గతంలో ఎన్నడూ లేనిది లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.కోట్లలో కరెంట్ బిల్లు కట్టాలని నోటీసులు పంపించడం ఎంతవరకు సమంజసమని, రైతులపై కాంగ్రెస్‌కు ఎందుకింత కక్ష సా ధింపు అని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ డ్డి ప్రశ్నించారు. కృష్ణ మండలం పుంజనూర్ ఎత్తిపోతల పథకానికి కరెంట్ బిల్లు చెల్లించాలంటూ ట్రాన్స్‌కో అధికారులు పంపిన నోటీసులు పంపడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీ అధ్య క్షతో కలిసి తన నివాసంలో విలేకరుల సమా వేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా చిట్టెం మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలంలో బీడు భూములకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన లిఫ్ట్‌లకు 1986 నుంచి రైతులకు కరెంట్ బిల్లు భారం మోపరాదనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం వరకు కూడా ఇరి గేషన్ శాఖ అనుసంధానంతో చెల్లిం చుకుంటూ రావడం జరి గిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత లిఫ్టులకు సంబంధించిన కరెంట్ బిల్లు కట్టాలని కృష్ణ మండలం ముడుమాల్ ఎత్తి పోతల పథకం పుం జనూర్ లిఫ్టు శ్రీ రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీ సభ్యులకు ట్రాన్స్‌కో అధికారులు 1 జూలై 2024న రూ. 2కోట్ల 64లక్షల 3,338 చెల్లించాలని నోటీసు పంపించారన్నారు. మరో రెండు నెలల తర్వాత 1 అక్టోబర్ 2024న రూ.2,63,17,512 బిల్లు చెల్లించకపోతే అక్టోబర్ 30న విద్యుత్ సర ఫరా ను నిలిపివేయడం జరుగుతుందని నోటీసులో పేర్కొనడం ఎంతవరకు సమంజసమన్నారు. సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గత ప్రభుత్వాలు రైతులకు అండగా నిలువగా, కాం గ్రెస్ సర్కారు మాత్రం గతంలో ఎన్నడూ లేనివి ధంగా రైతుల పై భారాన్ని మోపేలా చర్యలు చేపట్టడం సరికాదన్నారు. ని యోజకవర్గంలోని పుంజ నూల్‌తోపాటు ఇతర లిఫ్టులకు రూ.9 కోట్లతో కేసీఆర్ సర్కారులో మరమ్మతులు చేయించామన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పం దించి కరెంటు బిల్లుల నోటీసుపై స్పందించి తగిన చర్య లు తీసుకోవాలన్నారు. సమావేశంలో లిఫ్ట్ సొసైటీ అధ్య క్షులు శ్రీనివాసులు, స్వామిగౌడ్, మక్తల్ పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మం తు, నాయ కులు గాల్‌రెడ్డి, నర్సిం హరెడ్డి పాల్గొన్నారు.

అల్‌మనాక్ పక్కాగా అమలుపర్చాలి

- పాలమూరు యూనివర్సిటీ వీసీ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 22 : పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని పీజీ, బీఈడీ, డిగ్రీ కళాశాలల్లో అల్‌మనాక్ కచ్చితంగా అమలు చేయాలని వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం పీయూ అకాడమిక్ బ్లాక్‌లోని ఎంబీఏ విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధ్యాపకుల హాజరు, కాల నిర్ణయ పట్టిక, అల్‌మనాక్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దస్త్రాల నిర్వహణ, సమయపాలనపై అభినందించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా మరింత ప్రోత్సహించాలన్నారు. కచ్చిత మైన సమాచారం, పారదర్శకత ఉండేలా అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అంతా సమిష్టిగా ముందుకు సాగుతూ యూనివర్సిటీని ప్రతి ష్టాత్మకమైన వర్సి టీ సరసన నిలుపుదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ టూ వీసీ మధుసూదన్ రెడ్డి, పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర కిరణ్, ఎంబీఏ విభాగాధిపతి నాగసుధ, అధ్యాపకులు అర్జున్‌కుమార్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

నేడు గవర్నర్‌తో వైస్ చాన్స్‌లర్ల సమావేశం

ఈనెల 23న హైదరాబాద్‌లో గవర్నర్‌తో జరిగే సమావేశానికి పాలమూరు యూనివర్సిటీ వీసీగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ శ్రీనివాస్ మంగళవారం రాత్రి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలకు కొత్త వీసీల నియామకం చేపట్టిన నేప థ్యంలోనే గవర్నర్ వారితో సమావేశం ఏర్పాటు చేశారు. పాల మూరు వర్సిటీ అభివృద్ధి, నిధుల సమీకరణ, స్నాతకోత్సవం నిర్వహణ, మౌలి క వసతులు, సదుపా యాలు, ఇతర విద్యా భివృద్ధి అంశాలపై చర్చించే అవకాశం ఉన్నది.

అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌పై వేధింపులు

- డిప్యు టేషన్‌ను రద్దుచే సిన వనపర్తి ఇన్‌చార్జి డీడ బ్ల్యూవో
- నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం

వనపర్తి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : వనపర్తి డీడబ్ల్యూవో వేధిం పులకు పాల్పడడంతోపాటు మానసికక్షో భకు గురిచేయడంతో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధిత కుటుంబసభ్యుల కథనం మేరకు.. వనపర్తి జిల్లా పెబ్బేరులో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా వినోద రెండేండ్ల కిందట బాధ్యతలు చేపట్టారు. అయితే, ఏడాది కిందట పెబ్బేరు నుంచి జిల్లా డీడ బ్ల్యూవో కార్యాలయానికి డిప్యుటేషన్‌పై పంపించారు. ఈ క్రమంలో రెండు నెలల కిందట డీడబ్ల్యూవో ఉద్యోగవిరమణ పొందగా.. ఆత్మకూరు సీడీపీవోగా పనిచేస్తున్న లక్ష్మమ్మకు ఇన్‌చార్జి డీడ బ్ల్యూవో బాధ్యతలను అప్ప గించారు. లక్ష్మమ్మ గతంలో పెబ్బేరు సీడీపీవోగా పనిచేయగా.. సూపర్ వైజర్ వినోద డిప్యుటేషన్‌ను రద్దు చేసి పెబ్బేరుకు వెళ్లాలని ఆర్డర్లు ఇచ్చారు. కాగా, వినోద తన అనారోగ్య సమస్యలను వివరించి నెల గడువు కోరినా అంగీకరిం చకుండా మానసిక క్షోభకు గురిచే సింది. అలాగే వినోద డ్రెస్‌కోడ్‌పై కూడా జిల్లా అధికారిణి పలు రకాలుగా బాధపెట్టిందని, శుభ్రంగా ఉంటే కూడా జీర్ణించుకో లేక ఒత్తిడికి గురి చేసినందున మంగళవారం ఉదయం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిందని బాధిత కుటుంబస భ్యులు ఆరో పించారు. గమనించిన కుటుంబ సభ్యులు సూపర్ వైజర్‌ను ప్రభుత్వ దవాఖానకు తరలించి.. అక్కడి నుంచి మెరు గై చికిత్స కోసం ప్రైవేట్ దవాఖానకు తీసు క్లారు. ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పారు. ఈ విషయంపై ఇన్‌చార్జి డీడ బ్ల్యూవో లక్ష్మమ్మను వివరణ కోరగా.. పెబ్బేరులో సిబ్బంది తక్కువగా ఉన్నందున వినోద డిప్యుటేషన్‌ను రద్దు చేశామన్నారు. ఆమె అనా రోగ్య సమస్యలు, ఇతర అవసరాలపై నోటిమాటలు చెప్పిందని, ఎటువంటి లెటర్ ఇవ్వలేదన్నారు. ఫీల్డ్‌లో పనిచేస్తున్న, కార్యాలయంలోని ఉద్యోగుల డ్రెస్సిం గ్‌లో తేడా ఉంటుందని చెప్పామని, చిన్న విషయాలకు తొందరపాటు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు.

రూ.లక్షా 75వేలు స్వాహా

జడ్చర్ల, అక్టోబర్ 22 : మహాలక్ష్మి లోన్ ఇస్తామని సైబర్ నేరగాళ్లు రూ.లక్షా 75వేలు స్వాహా చేసిన ఘటన జడ్చర్ల మండలం గంగాపూర్‌లో చోటుచేసుకున్నది. గంగాపూర్‌కు చెందిన చెన్న కేశవులుకు సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌చేసి మీ భార్యకు మహాలక్ష్మి గ్రూప్ లోన్ వచ్చిందని చెప్పారు. బ్యాంక్ అకౌంట్ వివరాలు చెబితే అకౌంట్లో డబ్బులు పడతాయన్నారు. ఈ విషయం అంతగా అర్థం కాని చెన్నకేశవులు పక్కనే ఉన్న భూత్పూర్‌కు చెందిన మల్లేశ్‌కు విషయం తెలిపాడు. అతడు బ్యాంక్ అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్లకు చెప్పాడు. దీంతో వెంటనే చెన్న కేశవులు అకౌంట్ నుంచి రూ.లక్షా 75వేలు కాజేశారు. దాంతో బాధితుడు జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెద్దవాగులో తప్పిన ప్రమాదం

కొల్లాపూర్, అక్టోబర్ 22 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్, ముక్కిడిగుండం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగులో మంగళవారం పెను ప్రమాదం తప్పింది. మంగ ళవారం ముక్కిడిగుం డానికి చెందిన నరేశ్ కొల్లాపూర్ నుంచి ఆటోలో 16 మందిని ఎక్కిం చకొని పెద్దవాగులో నుంచి వెళ్తున్నాడు. వాగు ఉధృతి పెరగడంతో ఆటో వాగులో పడి పోయింది. వెంటనే ట్రాక్టర్ సాయంతో ప్రయా ణికులను వాగులో నుంచి బయటకు రావడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ఘటన మరువకముందే మరికొందరు బోలేరో వాహనంలో వాగును దాటేందుకు ప్రయత్నం చేశారు. వాహనం తడు పుతూ ప్రవహిస్తుండగా డ్రైవర్ చాకచక్యంగా అక్కడే న